తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
01, జూలై, 2026

# గురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 30 (జనంసాక్షి):** పేద విద్యార్థులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. మంగళవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, కాలేజీ బాలురు దామరాగిద్ద పాఠశాల సింగారం గెట్ సమీపన గల పాఠశాలను కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల్లో అదనంగా నిర్మించిన గదులను పరిశీలించారు.పాఠశాల్లో ఇంకా అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ, కిటికీలు ఇంకా మౌలిక సదుపాయల పై అరతీశారు. ఇంటర్మీడియట్ మరియు ఎస్.ఎస్.సి విద్యార్థులతో మాట్లాడి,వారి భవిష్యత్ విజయాల కోసం కొన్ని సూచనలు చేశారు.ఎస్.ఎస్.సి తరగతిలో గణితం తరగతిని విని, పిల్లలను కొన్ని ప్రశ్నలు అడిగారు తెలుసుకున్నారు.విద్యార్థుల ద్వారా వచ్చిన జవాబులపై సంతృప్తి చెందారు.అనంతరం స్నానాల గది, భోజనశాల, వంటగదిని సందర్శించారు. పాఠశాలకు గదులు వసతులపై అడిగి తెలుసుకున్నారు.

# మాజీ మంత్రులకు ఘన స్వాగతం



**ఉర్కొండ, జూన్ 30, (జనంసాక్షి);** జడ్చర్ల నియోజకవర్గంలో నిర్వహించే ఎస్ఐఆర్ పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమానికి వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డిలకు ఉర్కొండ స్టేజీ వద్ద బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు,భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్ల పరిశీలన

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**ఉర్కొండ, జూన్ 30, (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉర్కొండ పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ సంగ్రామ్ జి పాటిల్ తో కలిసి పరిశీలించారు. సీఎం పర్యటన విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి, పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ దర్శనానికి ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష, ఆలయ పరిసరాలు, హెలిప్యాడ్ స్థలం, మండల స్థాయి నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై నెలలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలోని అత్యంత ప్రసిద్ధ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి ఉర్కొండలో విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.

ఆలయ పండితులు ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలను కలెక్టర్, ఎస్పీకి అందజేశారు. అధికారులతో కలిసి పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాలను సందర్శించి, ముఖ్యమంత్రి ఆలయ దర్శనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఆలయ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

మిగతా 10లో..

# ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రజలకు నూటికి నూరు శాతం అందించాలి

**- ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**
**- వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆన్‌లైన్ సమీక్ష**



**సంగారెడ్డి, జూన్ 30 (జనంసాక్షి):** జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ నూటికి నూరు శాతం అందేలా సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ సమావేశం నిర్వహించి ఆరోగ్య సేవల అమలుపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన వాతావరణం, మరుగుదొడ్ల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి రోగులకు అనుకూలమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక వసతులను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఆదర్శవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలిత దేవి, జిల్లాస్థాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నేడు మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం

**- ఫోటోలు, వీడియోలు తీయొద్దనడం సరైంది పద్ధతి కాదు".. అని కౌన్సిలర్ జుబేర్ వ్యాఖ్యలు**







**మెదక్, జూన్ 30 (జనంసాక్షి):** మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ మాట్లాడుతూ వార్డులోని గాంధీనగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, పలు చోట్ల డ్రైన్స్, సీసీ రోడ్డు సమస్య ను పరిష్కరించాలని కోరారు. వార్డులో వీధి దీపాల పాడితే నా సొంత నిధులతో వీధి దీపాలు తీసుకుని వచ్చిన వాటిని బిగించేందుకు మున్సిపల్ సిబ్బంది సహకరించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిధులతో నూతనంగా చర్చ్ ప్రాంగణంలో వేసిన సీసీ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి పరిష్కారం కోసం రోడ్డు పైన స్పీడ్ బ్రేక్ ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న వర్షాకాలంలో దృశ్య వార్డుల వారిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో కౌన్సిలర్ గౌస్ ఖురేషి మాట్లాడుతూ గత సమావేశంలో తమ వార్డును పరిశీలిస్తామని చెప్పిన మెదక్ మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్ ఇప్పటి వరకు రాలేదన్నారు. వర్షాకాలంలో తమ వార్డులోని చమన్ ప్రాంతంలో చిన్న వర్షానికే మోకాలి లోతు వరకు నీరు నిలుస్తోందని, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. బోనాల సందర్భంగా అన్ని బ్యానర్లు తొలగించి ఒక బ్యానర్ మాత్రమే ఉంచడం సరైంది కాదన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని సూచించారు.

మెదక్ పట్టణంలో 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ సమావేశంలో మీడియా ప్రతినిధులు ఫోటోలు, వీడియోలు తీయవద్దని చెప్పడం వారి హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో చైర్పర్సన్ రాధిక తన పేరును పొరపాటున "షమీ"గా సంబోధించగా, "నా పేరు జుబేర్ మేడం" అని ఆయన సరిదిద్దారు. కౌన్సిలర్ పేరు గుర్తు లేకపోవడంపై సమావేశంలో చర్చ జరిగింది.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు కీలకమే

**- మాజీ మంత్రి, జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్**



**న్యాల్‌కల్, జూన్ 30, (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ఓటు గల్లంతు అవ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు బీఎల్ఎలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గపు ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ బీఎల్ఓలు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని ముంగి గ్రామ ప్రధాన కూడలి సమీపంలోని ఓ ప్రాంగణంలో నిర్వహించిన.. "ప్రత్యేక సమగ్ర సవరణ"(సర్), బిఎల్ఏల అవగాహన సదస్సుకు హాజరై మార్గదర్శనం చేసిన అనంతరం.. గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాజీ మంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతమని, అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లు అక్రమంగా, కుట్రపూరితంగా తొలగించే అవకాశం ఉందని, అర్హత కలిగిన ప్రతి ఓటరు.. జాబితాలో తన పేరు నమోదు అయ్యిందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. అక్రమంగా ఓట్లను తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం, ఓటు చోరీకి పాల్పడడం వంటి ప్రయత్నాలు కొనసాగితే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా.. పార్టీ శ్రేణులు, బిఎల్ఎలు మరింతగా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ సమన్వయకర్త మహమ్మద్ గౌస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ఉజ్వల రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిలింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, చంద్రప్ప, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పరిశ్రమల శాఖకు ప్రకాష్‌రావు సేవలు అమోఘం : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, జూన్ 30 (జనంసాక్షి):** పదవీ విరమణ మీ జీవితంలో, కొత్త ఆనందాలకు, అనుభవాలకు నాంది పలకాలి. జిల్లా పరిశ్రమల అధికారిగా పదవి విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్ వెల్లడి. జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులు అంకిత భావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పరిశ్రమల శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.

మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌డిఓపిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిపిఆర్‌ఓ రామచంద్ర రాజు ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**

పదవీ విరమణ (రిటైర్మెంట్) అనేది జీవితంలో ఒక గొప్ప ఘట్టం. వారి సుదీర్ఘమైన శ్రమను, అనుభవాన్ని గుర్తించి అభినందించడానికి కొన్ని అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని, పదవీ విరమణ పొందిన జిల్లా పరిశ్రమల అధికారి తమ విధి నిర్వహణలో నిష్కళంకమైన సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలను చాటుతూ పరిశ్రమల శాఖ ప్రతిష్ఠను పెంపొందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి వారి అనుభవం, సేవాభావం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం బంధువులు, జిల్లా పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు, స్నేహితులు, పూల బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఆంజనేయస్వామి గజస్తంభ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట, జూన్30 (జనంసాక్షి):**
సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో గజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిల ఆశి రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, సిడిసి మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడీల సుమిత్ర సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు మధుకర్ రెడ్డి, గడీల కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాజాతరతో పల్స్ పోలియోపై అవగాహన



**నంగునూరు, జూన్ 30 (జనంసాక్షి):** తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాంజలి రాజేశ్ బృందం మంగళవారం నంగునూరు మండలం ఘణపురం గ్రామంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించింది. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్, సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడి ఆదేశాల మేరకు ఈ కళాజాత కార్యక్రమం నిర్వహించినట్లు కళాంజలి రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. బడిబాట, ప్రజాపాలన అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై పాటలు, నాటికలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా చైతన్యం కల్పించారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కళాకారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి ఘనపురం సాయిలు హాజరై మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కళాజాత ద్వారా ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వీక్షించి కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాంజలి రాజేశ్ (టీమ్ లీడర్), దీకొండ భాస్కర్, ముదిగొండ నర్సింలు, పుల్లూరు యాదగిరి, వీరబత్తిని వెంకటేశ్ (వి.వి.కన్న), మోతే బాబు, సడిమెల రాజమణి, బండ మంజుల, ఎల్లగారి శేఖర్, నర్సయ్య పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన.. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్



**సదాశివపేట, జూన్30 (జనంసాక్షి):** సదాశివపేట మండలం సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ సూరారం గ్రామానికి వెళ్లి షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విటల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, బిక్షపతి, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, ఆఫ్సర్ పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

**- ఇంటి కూల్చివేతను నిలిపివేసి న్యాయం చేయాలని తోళ్ల రేణయ్య విజ్ఞప్తి**



**ఉప్పునుంతల, జూన్30 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన తోళ్ల రేణయ్య తన భూ సమస్యను పరిష్కరించి, ఇంటి కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. 2015లో అప్పటి ఎమ్మార్వో, సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామానికి, వ్యవసాయ పొలాలకు దూరంగా ఉండటంతో రైతుల సౌకర్యార్థం సర్వే నంబర్-9లో భూమిని కొనుగోలు చేసి, అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో ప్రభుత్వానికి విరాళంగా అందజేశామని తెలిపారు. అనంతరం ఆ భూమిలో పలువురు రైతులు ఇళ్ల బేస్‌మెంట్లు నిర్మించుకోగా, తాము కూడా ఇంటిని నిర్మించుకుని అప్పటి నుంచి అక్కడే నివాసం ఉంటున్నామని పేర్కొన్నారు.



మూడు నెలల క్రితం గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడితో ఇంటిని ఖాళీ చేయించారని, ప్రస్తుతం సుమారు రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని కూల్చివేస్తామని అధికారులు, పోలీసులు మౌఖికంగా హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. అదే గ్రామంలోని సర్వే నంబర్--2లో పలువురు ఇళ్లను నిర్మించుకుని నివసిస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, తమను మాత్రమే లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాము ప్రస్తుతం నివాసముంటున్న ఇంటిని కూల్చివేయకుండా రక్షించి, అందులోనే నివసించేలా తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తహసీల్దార్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సుల్తాన్, పర్వతాలు, యాదయ్య, గెలవయ్య, బింగి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**- మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, టాస్క్ సిఓఓ**



**వెల్దండ, జూన్ 30 (జనంసాక్షి):**
నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆలయాలు కేవలం పూజలు నిర్వహించే ప్రదేశాలు మాత్రమే కాదు,సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు, ఆధ్యాత్మికత, ఐక్యతను పరిరక్షించే పవిత్రమైన కేంద్రాలని అన్నారు. అనంతరం సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుండాల ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.2,00,000/రెండు లక్షలు విరాళం అందించారు.,భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే ప్రతి మంచి కార్యక్రమానికి, ఆలయాల అభివృద్ధికి తన సహకారం నిరంతరం కొనసాగుతుంది అని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,వారు ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శిరీష వెంకటయ్య,ఉప సర్పంచ్ కొమ్ము లింగం, వార్డు సబ్యులు కొమ్ము కృష్ణ,విజయ్,పార్వతమ్మ, అంజయ్య,గ్రామ అధ్యకులు కొమ్ము కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, లింగం,రామస్వామి,రాములు, శ్రీను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గువ్వల బాలరాజు జన్మదిన వేడుకలు

**- పండ్ల పంపిణీ,అన్నదానంతో మాజీ ఎమ్మెల్యే బర్త్‌డే సెలబ్రేషన్స్**

**అచ్చంపేట జూన్ 30, (జనంసాక్షి):** అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు జన్మదిన వేడుకలను బీజేపీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆయన దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం అచ్చంపేట లింగాల చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తర్వాత పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి, అచ్చంపేట బస్టాండ్ ప్రాంతాల్లో పండ్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక అనాథాశ్రమంలో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మదునాగుల మహేందర్, మంగ్య నాయక్, బాలాజీ, ధర్మా నాయక్, జానకి, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌తో పాటు శంకర్ మాదిగ, రాకేష్, చందు నాయక్, చింత చందు, రంగినేని రవీందర్, శివచంద్ర, పంబ రాజు, శ్రీను నాయక్, గాలిముడి రామ, అనీల్, అంతటి వెంకటేష్, బోయ రాజు, పరుశరామ్, రవి నాయక్, తిరుపతి యాదవ్, అంజి, జిబిఆర్ సోషల్ మీడియా ఇంచార్జ్ చౌట శివ, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తూప్రాన్‌గా మార్చాలి





**తూప్రాన్, జూన్30 (జనంసాక్షి):** స్వచ్ఛ తూప్రాంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ పొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. వర్షాకాలం వచ్చినందు నా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా చెత్త బండిలో వేయాలని సూచించారు .తూప్రాన్ మున్సిపాలిటీ లోని 13వ వార్డు లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బొంది రజిని రవీందర్ గౌడ్,వార్డు కౌన్సిలర్ చెలిమెల రాములు పాల్గొని వార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించి, అండర్ డ్రైనేజీ కాలువలు క్లీన్ చేపిస్తూ, వీధిలైట్లు రిపేర్ చేసి, వార్డు లోని ప్రజలతో మాట్లాడి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి స్వచ్ఛ తూప్రాన్‌గా మార్చాలని, వర్షాకాలం సమిపించిన సందర్భంగా ప్రజలందరూ రోగాల పట్ల అప్రమత్తంగా వుండాలని చైర్‌పర్సన్ రజిని రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పసుల నారాయణ, ఉపేందర్, నానీ వెంకట్, ఎన్విరాల్ మెంటల్ ఇంజినీర్ మధు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతం విద్యార్థిని నివేదితకు గాంధీ ఫెలోషిప్



**పటాన్చెరు, జూన్ 30 (జనంసాక్షి):** ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌నకు, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎం.ఏ. ఎకనామిక్స్ విద్యార్థిని ఆర్. నివేదిక ఎంపికైంది. ఈ విషయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. న్యూఢిల్లీలోని పిరమల్ ఫౌండేషన్ అందించే, జాతీయంగా గుర్తింపు పొందిన నాయకత్వ కార్యక్రమం ఇదని, సామాజిక పరివర్తనకు కట్టుబడి ఉన్న యువతలో మార్పును ప్రోత్సహిస్తుందని వివరించారు.

గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ నకు నివేదిత ఎంపిక కావడం, సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం, గీతంలో పెంపొందించిన సానుభూతి, సేవ, శ్రేష్ఠత వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు విశ్వవిద్యాలయ నాయకత్వం నివేదితను అభినందించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, సమర్థవంతమైన నాయకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచినట్టు తెలియజేశారు.

## పేట పశువుల సంత

## నేడు పున ప్రారంభంను విజయవంతం చేయాలి


**- మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి**



**నారాయణపేట, జూన్30 (జనంసాక్షి):** నారాయణపేట మార్కెట్‌లో నిలిచిపోయిన పశువుల సంతకు ఈ నెల 1న పున ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సంతను పున ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ సంత ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంత ఏర్పాటుకు స్థలాన్ని చదును చేసి అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కోణంగేరి హన్మంతు,కార్యదర్శి బాలమణి,డైరెక్టర్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు





**అమరచింత, జూన్ 30 (జనంసాక్షి):** నందిమల్ల గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకున్నది స్థానికులు కథనం ప్రకారం అమరచింత మండలం నందిమల్ల గ్రామం సమీపంలో కొత్తకోట పట్టణానికి చెందిన సాత్విక్(18) రవి(20) జూరాల ప్రాజెక్టు సందర్శన నిమిత్తం వచ్చి తిరిగి కొత్తకోటకు వెళుతున్న సందర్భంలో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. గ్రామ ప్రజలు 108 వాహనం సమాచారం చరవేసి ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతిఒక్కరూ పాల్గొనాలి : తహసిల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్



**సదాశివపేట, జూన్30 (జనంసాక్షి):** ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర వివరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని తహసిల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్ కోరారు. మంగళవారం పట్టణంలోని 16వార్ గొల్లకెరిలో వార్డు కౌన్సిలర్ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఓటర్ జాబితాల ప్రక్షాళన ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ జాబితాలో పేరు, చిరునామా, వయసు తదితర వివరాల్లో మార్పులు ఉన్న వారు సంబంధిత ఫారాల్లో స్పష్టంగా నమోదు చేసి సమర్పించాలని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకొని ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా ఓటర్ జాబితాల ప్రక్షాళన విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. బూతుస్థాయి అధికారులు (బిఎల్ఓలు) ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ఎన్యుమరేషన్ ఫారాల నింపడంలో అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ షాజీ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మునిపల్లి సత్యనారాయణ, ఎంఆర్ఎఫ్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్, బిఎల్వోలు, బిఎల్ఏల, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బియ్యం తూకం వేసి ఇస్తేనే తీసుకుంటాం

**- రేషన్ డీలర్ల ధర్నా**



**తూప్రాన్, జూన్30 (జనంసాక్షి):** బియ్యం గోడౌన్ వద్ద నుండి డీలర్లకు బియ్యాన్ని తూకం వేసి ఇవ్వాలని కోరుతూ తూప్రాన్ మనోహరాబాద్ శివంపేట మండలాల డీలర్లు డీలర్ పాయింట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తూకం వేయకుండా బియ్యం సరఫరా చేయడంతో తాము ఒక్కో డీలర్ కింటాల్ నుండి 3:00 బియ్యం వరకు తక్కువ వస్తున్నాయని తాము అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బియ్యం గోడౌన్ వద్ద నుండి ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పాయింట్ ఇంచార్జి అమ్మాయిలు సహకరించడం లేదంటూ వాపోయారు బియ్యాన్ని లారీ నుండి వేరే లారీలోకి మార్చి ఇవ్వడంతో ఒక్కో బస్తాకు కిలో నుండి ఐదు కిలోల వరకు తక్కువ వస్తున్నాయని అన్నారు. గతంలో ఈపాస్ మెషిన్లు లేకపోవడంతో ఎలాగో అలాగు సర్దుబాటు చేశామని రాష్ట్ర ప్రభుత్వం ఈపాస్ మెషిన్లు ప్రవేశ పెట్టడంతో తమకు ఒక గింజ మిలడం లేదని అన్నారు గోడౌన్ నుంచి వచ్చే బియ్యం తక్కువ రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గోడౌన్ పాయింట్ నుండి తూకంవేసి ఇచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై బియ్యం గోడౌన్ ఇంచార్జి అహ్మద్ కానీ ఇటీవలనే ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్నానని డీలర్లకు తూకంవేసి ఇవ్వడానికి అభ్యంతరం వీలైతే వచ్చి తూకం వేసిన తర్వాత తీసుకెళ్లాలని చెప్పారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ శివంపేట డీలర్లు శ్రీనివాస్ పాపయ్య చారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పేరుతో రాజకీయాలు మానుకోవద్దు.. నష్టపరిహారంపై ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- బుద్ధారం ముంపు బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుంది : బోటుక చంద్రయ్య**



**గోపాలపేట, జూన్ 30 (జనంసాక్షి):**
గోపాలపేట, బుద్ధారం చెరువు ముంపు బాధిత రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గోపాలపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బుద్ధారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోటుక చంద్రయ్య తెలిపారు. రైతుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మానుకోవాలని, ప్రభుత్వం ఇప్పటికే నష్టపరిహారం పెంపుపై సానుకూలంగా స్పందించినప్పటికీ ధర్నాల పేరుతో రైతులను రెచ్చగొట్టడం సరికాదని ఆయన విమర్శించారు.

ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశమై నష్టపరిహారం పెంపుపై హామీ ఇచ్చారని, సమస్య పరిష్కార దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సమయంలో రాజకీయ ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధికే కొందరు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బిల్లులు అప్పుడే ఎందుకు విడుదల కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వైఫల్యాలను ప్రస్తుత ప్రభుత్వంపై నెట్టడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. బుద్ధారం ముంపు బాధిత రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ చైర్మన్ పెంటారావు, మాజీ ఉపసర్పంచ్ కావలి నాగరాజు, ఎల్లగౌడ్, నరేందర్ గౌడ్, తిరుపతయ్య, పర్వతాలు, మద్దిలేటి, హన్మంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పెద్దపీట... అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సన్ వే ఓపస్

**- ఫ్రైడ్ పార్కు కాలనీలో రూ.5.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**అమీన్పూర్, జూన్ 30(జనంసాక్షి):** పటాన్చేరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఫ్రైడ్ పార్కు కాలనీ, సన్ వే ఓపస్ కాలనీలలో రూ. 5.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డివైడర్, ఫుట్ పాత్, మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కులు. వీధి దీపాలు, మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్‌ను గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మున్సిపాలిటీ నుంచి నగరపాలక సంస్థగా చేయడంతో పాటు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని గుర్తుచేశారు. అమీన్పూర్, బీరంగూడ పరిధిలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని.. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనను సిద్ధం



చేస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డిఈ వెంకట రమణ, మాజీ కౌన్సిలర్ రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రాములు, సీనియర్ నాయకులు చౌటకురి బాలరెడ్డి, ఉపేందర్ రెడ్డి, జగదీశ్వర్, కొల్లూరి యాదగిరి, చౌటకురి మహిపాల్ రెడ్డి, సునీత, కాలనీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మామిడిగిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు



**న్యాల్‌కల్, జూన్ 30, (జనంసాక్షి):** గత కొంతకాలంగా అరకొరగా నీటి సరఫరాతో తరచుగా త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామస్తులను నీటి ఎద్దడిని తీర్చేందుకు స్థానిక సర్పంచ్ సవితా రెడ్డి దృష్టి సారించారు. స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ చొరవతో ఇటీవలే రెండు బోరు బావులను ఏర్పాటు చేశారు. బోరు మోటార్లను ఏర్పాటు చేసి అప్పట్లో త్రాగునీటిని సరఫరా చేయించారు. ఏర్పాటు చేసిన బోరు బావుల్లో నీరు తగ్గిపోవడం, బోరు మోటార్ల మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో తరచుగా కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామ సర్పంచ్ సవితా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్నాథ్ రెడ్డి, తదితరుల చొరవతో.. తిరిగి మోటార్‌ను ఏర్పాటు చేసి, తదితర మరమ్మత్తులను చేపట్టారు. హనుమాన్ దేవాలయ ఆవరణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, దళిత కాలనీల్లో త్రాగునీటి ఎద్దడిని తీర్చేందుకు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఎద్దడి తీరడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్



**వనపర్తి రూరల్, జూన్29, (జనంసాక్షి):** పెబ్బేరు మండల పరిధిలో జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడికి చేరుకున్న వారు బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు అవసరమైన అన్ని వైద్య సేవలు త్వరితగతిన అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ... ప్రమాద బాధితులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రాము, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం నూతనంగా బాధ్యత స్వీకరించిన ఎంపీడీవో సువర్ణను బిఆర్ఎస్ నాయకులు సన్మానం



**శ్రీరంగాపూర్, జూన్ 30 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండలంలో నూతన బాధ్యత స్వీకరించిన ఎంపీడీవో సువర్ణను బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఘనంగా అభినందించి మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. మండల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో అమలులో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయము అవసరమని నాయకులు పేర్కొన్నారు.

అనంతరం ఎంపీడీవో సువర్ణ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అందించేందుకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి మరియు పిఏసిఎస్ ప్రెసిడెంట్ మాజీ జగన్నాథం నాయుడు మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, రాధాకృష్ణ, పలుసా శంకర్ గౌడ్, ఆనంద్ రాజ్, కంబాల పూర్ సర్పంచ్ విజయకుమార్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివసాగర్ శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కాజా బి ఆంజనేయులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సర్ తో ఓటు హక్కును తొలగించే కుట్ర

**- ఆయుధం లాంటి ఓటును కాపాడుకోవాలి : పట్నం నరేందర్ రెడ్డి**

**గుండుమాల్ జూన్ 30(జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)తో రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును తొలగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఆ కుట్రలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుండుమాల్ మండల కేంద్రంలో బీఎల్ఎలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఏం ఎల్ ఎ పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్ పై ప్రతి భారస కార్యకర్త చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ బిఎల్ఎ లతో కలిసి ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలిస్తు ఉండాలని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు భారస కార్యకర్తల ఓట్లను తొలగించేందుకు బిఎల్ఎలను భయపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి విషయాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని, కార్యకర్తలు గానీ ఊళ్లలో తిరుగుతుంటే ఆరు గ్యారంటీలపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తు బిఎల్ఎలను భయపెడుతూన్నారని మండిపడ్డారు. పెన్షన్ల పై వృద్ధులు, మహిళలు, వికలాంగులు కాంగ్రెసు ను కడిగి పారేస్తున్నారు. ఇంక ప్రజలు వారిని నమ్మె పరిస్థితి లేదని అన్నారు. ఎవరైనా రెండు చోట్ల ఓటు ఉంటే వెంటనే ఒక్క ఓటును తొలగించి మీ స్వంత గ్రామంలో



మాత్రమే ఓటు హక్కును కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బారసా కార్యకర్త ఈ కార్యక్రమం ముగిసే వరకు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను "సర్ "పై అవగాహన కల్పించాలని సూచించారు. మన కార్యకర్తల ఒక్క ఓటు కూడా తొలగించకుండా జాగ్రతగా ఉండాలని, ఎవరైనా రెండు చోట్ల ఓటు ఉంటే అది చట్టరీత్యా నేరమని, అందుకుగాను ఒక ఏడాది జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రాబోయె ఎన్నికల్లో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే, కొడంగల్ లో ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. గులాబీ సైన్యమంతా ప్రజా పోరాడుతూ ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరారం మాజీ సర్పంచ్ తిరుపతి, బాలకిష్టప్ప, బాలాజీ, మల్లేష్, రాజు, జగన్ రెడ్డి, బుగ్గప్ప, బోగారం రాజు, వడ్ల రాజు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం.. ఆలయ ప్రారంభోత్సవం

**- ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రారంభం**

**- ఇప్పపహాడ్ గ్రామ అభివృద్ధే మా లక్ష్యం**

**- సర్పంచ్ బెక్కెరి సునీత రాజశేఖరరెడ్డి**

**ఉర్కొండ, జూన్ 30, (జనంసాక్షి);** గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించుకోవడం స్థానిక ఎన్నికల్లో ఇప్పపహాడ్ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామ నడిబొడ్డున శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మరియు శివాలయం నూతనంగా నిర్మించడం మా పూర్వజన్మ సుకృతం అని ఇప్పపాడు గ్రామ సర్పంచ్ బెక్కర సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు.

మంగళవారం నిర్వహించిన ఆలయ ప్రతిష్ట మహోత్స వానికి ప్రతిఒక్కరు కుటుంబ సమేతంగా కలిసి వచ్చి స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారని.. మా ఆహ్వానాన్ని మన్నించి అధిక సంఖ్యలో హాజరు అయినందుకు ఇప్పపహాడ్ సర్పంచ్ బెక్కెరి సునీత రాజశేఖరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామ నడిబొడ్డున నూతనంగా నిర్మించిన ప్రసన్నాంజనేయ స్వామి శివాలయం నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పపహాడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని.. గ్రామ అభివృద్ధి కోసం తమ కుటుంబం నిస్వార్థంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

గ్రామ ప్రజలకు స్థానిక ఎన్నికల్లో వచ్చిన మాట ప్రకారం.. నూతనంగా పునః నిర్మించిన ప్రసన్నాంజనేయ స్వామి శివాలయం ప్రతిష్టాపన మహోత్సవానికి పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, హాజరై కార్యక్రమాన్ని



జయప్రదం చేయాలని కోరారు. ఆలయ నిర్మాణంలో అహర్నిశలు అలుపెరుగక కష్ట పడి పని చేసిన గ్రామ ప్రజలకు, హనుమాన్ భక్త బృందానికి, గ్రామ పెద్దలకు యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో జూలై 2న స్పాట్ అడ్మిషన్లు

**- పేట ప్రిన్సిపాల్ సి. శ్రీలత**



**పెద్ద శంకరంపేట, జూన్30 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట లోని తిరుమలాపూర్‌లో తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి,7వ తరగతి ,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (MPC.BIPC.CEC. ACE) (2026-27)కి మిగిలిపోయిన ఈ ఖాళీ సీట్లను 02 జూలై2026 ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయని పేట ప్రిన్సిపాల్ శ్రీలత ప్రకటనలో తెలిపారు.

అడ్మిషన్ పరీక్షకు హాజరైన విద్యార్థులను మాత్రమే దీనికి పరిగణనలోకి తీసుకుంటామన్నారు. మూడవ జాబితా విడుదల తర్వాత కూడా భర్తీ కాకుండా మిగిలిపోయిన సీట్లు ఈ స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయబడతాయన్నారు. 02 జూలై 2026న అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభానికి ముందు, ఖాళీల ఖచ్చితమైన సంఖ్య ,కేటగిరీ వివరాలు ప్రకటించబడతాయి. ఎంపికైన విద్యార్థులకు అవసరమైన పత్రాలను సమర్పించడానికి, అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఒక రోజు సమయం ఇవ్వబడుతుందని తెలిపారు.

## తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తప్పవు!



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 30, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, దుబాయ్ నుండ బీఆర్ఎస్ పర్యింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు సంబంధిరగా ప్రచారం జరుగుతున్న తెలుగు స్క్రైబ్ ఛానల్పై, శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మ్యాటూకుడు, నిరాధారమైన, అసత్య వార్తలను ప్రసారం చేయడం వెంటనే నిలిపి వేయాలని హెచ్చరించారు.

## ఎంపీ ల్యాడ్స్ నిధులతో రూ.10 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం



**కొండాపూర్, జూన్ 30 (జనంసాక్షి):** కొండాపూర్ మండలంలోని మందాపూర్ గ్రామంలో ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా ధన్యవాదాలు తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ ప్రజలంతా పార్టీలకు అతీతంగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్, రాజేందర్ రెడ్డి, బీజేపీ గ్రామ అధ్యక్షుడు మహేందర్, సాయి రెడ్డి, మైబు, విఠల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ. 75 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

**- ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, జూన్ 30 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన డి.రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో బాధిత కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని కలిసి బాధిత కుటుంబ సభ్యులు పరిస్థితిని వివరించి, సహాయం చేయాల్సిందిగా కోరారు. వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) నుండి రూ. 75,000.00 (డెబ్బై ఐదు వేల రూపాయలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాజు నిమ్స్ ఆస్పత్రిలో మంచి వైద్యం చేయించుకుని, త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తక్షణ స్పందనపై బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

## వేధింపులు ఎదురైతే భయపడొద్దు.. షీటీంను సంప్రదించండి : ఎస్పీ



**మెదక్, జూన్ 30 (జనంసాక్షి):** మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపుల నివారణ కోసం షీ టీం నిరంతరం నిఘా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జూన్ నెలలో షీటీం చేపట్టిన ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యల్లో భాగంగా 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్పీ వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన 12 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళలు, బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో మహిళల భద్రత, అత్యవసర సేవలు, షీటీం సేవలు, సైబర్ నేరాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించినట్లు వివరించారు. వేధింపులకు గురైన మహిళలు, బాలికలు భయపడకుండా వెంటనే షీటీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లెక్సీల తొలగింపులతో హైటెన్షన్

**- పోలీసులు బిజెపి నేతల మధ్య వాగ్వాదం**





**అచ్చంపేట, జూన్ 30, (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పుట్టినరోజు సందర్భంగా అచ్చంపేట పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే సంబంధిత అనుమతులు లేవని పేర్కొంటూ పోలీసు బందోబస్తుతో మున్సిపాలిటీ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకే ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. పుట్టినరోజు వేడుకల కోసం ఒక్కరోజు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికీ అనుమతి అవసరమా అంటూ పోలీసులను ప్రశ్నించారు. ఈ క్రమంలో బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో ఉద్రిక్త పరిస్థితి అదుపులోకి వచ్చింది. బీజేపీ కార్యకర్తలను అక్కడి నుంచి చెదరగొట్టి పంపించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పుట్టిన రోజు వేడుకలు జరగలేదా? అప్పుడు మేము అడ్డుకున్నామా? అంటూ బీజేపీ నేతలు ప్రశ్నించారు. సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని కార్యకర్తలు తెలిపారు. సీఐ నాగరాజు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మంగ్యా నాయక్, శంకర్ మాదిగ, ధర్మ నాయక్, మహిళా నాయకురాలు బలుమూరు జానకి తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**రాజాపూర్, జూన్30 (జనంసాక్షి):** రాజాపూర్ మండలం గుండ్ల పొట్లంపల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. గ్రామానికి చెందిన రైతు గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ కార్యక్రమానికి జడ్చర్ల శాసన సభ్యులు ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా ఆయిల్ పామ్ మొక్కలను నాటి ఈ మెగా డ్రైవ్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారని, జడ్చర్ల ఉద్యానవన శాఖ అధికారి తెలిపారు.నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను చేపడుతున్నట్లు తెలిపారు. సంప్రదాయ పంటల కంటే ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు స్థిరమైన,దీర్ఘకాలిక అధిక ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు లభించే డ్రిప్ ఇరిగేషన్, మొక్కల సబ్సిడీ, అంతర పంటల యాజమాన్యంపై క్షేత్రస్థాయిలో పూర్తి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నామని ఆయన వివరించారు. రేపు జరగబోయే ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, వివిధ గ్రామాల నుంచి ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి గల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమంలో మరిన్ని వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని ఉద్యానవన అధికారి తెలిపారు.

## రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

**- రైతు భరోసా సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**





**గద్వాల నడిగడ్డ,జూన్ 30(జనంసాక్షి);** ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ఇటీవల విత్తన మేళాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాదు నుంచి ప్రతి రైతుకు ఎకరానికి రూ.12000 పంట పెట్టుబడి సాయం ను వారి ఖాతాల్లో జమ చేసే రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమా న్ని గద్వాల మండలం చేనుగోనుపల్లి గ్రామ రైతువేదికలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రైతులతో కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, పలు శాఖల ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి రైతు భరోసా కార్యక్రమంలో తమ ప్రసంగాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మమ్మ, పిఏసిఎస్ చైర్మన్ సుభాన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఏవో ప్రతాప్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు వెటర్నరీ వైద్య అధికారులు అందుబాటులో ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**



**మిడ్జిల్, జూన్ 30,(జనంసాక్షి):** మండలంలోని పాడి రైతులకు వెటర్నరీ వైద్య అధికారులు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని వైద్య అధికారి శివరాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న. లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పరిశీలించారు. పాడియావులకు సీజనల్ వ్యాధులపై ఆరా తీశారు మండల లోని గోపాల మిత్రుల పని చేస్తున్న పశు వైద్యుల పనితీరును డాక్టర్ శివరాజును అడవి తెలుసుకున్నారు.రైతులు పాడి పై ఆధారపడి జీవనం వారికి సీజనల్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నివారణ మందులు అందజేయాలని సూచించారు.పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండడం వల్ల కొత్త పశు వైద్య ఉపకేంద్రాలు sanction కోసం ఆరా తీశారు.

పశువైద్యం మరియు పాల ఉత్పత్తి మండలంలో గణనీయంగా ఉందని మరియు ఇంకా పెంచడానికి కావాల్సిన వాటిపై ఆరా తీశారు. ..

ఉచిత లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో మిడ్జిల్, మల్లాపూర్ మరియు వేముల గ్రామాలలో పశు వైద్య సిబ్బందిచే పాడి పశువులకి మరియు దుక్కి దున్నే పశువులకి,మూడు నెలలు నిండిన ప్రతి పశువుకి ఉచితంగా టీకాలు ఇవ్వడం జరిగింది.

ఈ రోజు 564 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.

**వ్యాధి లక్షణాలు :**

1) ఈ వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం మరియు పని సామర్థ్యం తగ్గడం వల్ల అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుంది..

2) చర్మం పైన మరియు నోటిలో బొబ్బలు ఏర్పడి పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకండి నిరసించి చనిపోతాయి..

**నివారణ :**

కావున మూడు నెలల వయసు దాటిన దూడలకు మరియు పెద్ద పశువులకు ఏడాదికి ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి... ఈ కార్యకమం లో పాడి రైతులు,పశువైద్య సిబ్బంది - నర్సింహా, శ్రీనివాస్ ఖఅஸ పాండు, గోపాలమిత్రలు -నరసింహ,వేణు గోపాల్ ,రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# లక్ష్మారెడ్డికి పిఆర్‌టియు ఘననివాళి



**నారాయణపేట జూన్ 30(జనంసాక్షి):** పిఆర్‌టియుటిఎస్ మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఉట్కూర్ మండల కేంద్రంలో బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిఆర్‌టియు ఉట్కూరు మండలశాఖ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ,కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయురాలు కుసుమ కుమారి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఉట్కూరు మండలంలో ఉపాధ్యాయుల సేవలో నిరంతరం లక్ష్మారెడ్డి ఉండేవారని ఎవరు వచ్చినా వారి సమస్యల పరిష్కారం కోసము కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రస్తుతము ఉన్న నాయక త్వం వారు చూపిన బాట లోనే పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి మన మందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం పాటుపడుతుందని అన్నారు. వర్ధంతి సమావేశంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు ఫజల్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ సీనియర్ ఉపాధ్యాయులు గుర్నాథ్, నారాయణ,లక్ష్మారెడ్డి, ఆనంద్ సుజాత,పద్మావతి, శ్రీవిద్య, శశిరేఖ రాజేశ్వరి,సత్యపాల్, ఆనంద్, భాస్కర్ గోపాల్, ఆంజనేయులు, శివరాజ్, సలాం మహేష్,వెంకటప్ప, బన్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగుపర్చాలి

**- రెగ్యులర్ డాక్టర్లు, గైనకాలజిస్టు, దంత వైద్యుడిని నియమించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి**

**- సీపీఎం జిల్లా కమిటీ బృందం ఆస్పత్రి సందర్శన.. ప్రభుత్వానికి పలు డిమాండ్లు**



**ఉప్పునుంతల, జూన్ 30 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యులను నియమించి, స్టాఫ్ నర్స్ ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు గైనకాలజిస్టు, దంత వైద్యుడిని నియమించాలని సీపీఎం జిల్లా కమిటీ బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం ఆస్పత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించిన అనంతరం సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్ మాట్లాడుతూ, ఆస్పత్రిలో ఎక్స్‌రే, ఈసీజీ వంటి వైద్య పరికరాలు ఉన్నప్పటికీ వాటిని నిర్వహించే టెక్నీషియన్లు లేక ప్రజలకు సేవలు అందడం లేదన్నారు. వెంటనే అవసరమైన టెక్నీషియన్లతో పాటు స్పెషలిస్టు వైద్యులను నియమించి అన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆస్పత్రిలో కాన్పులు నిర్వహించేలా గైనకాలజిస్టును నియమించాలని, దంత వైద్యుడిని అందుబాటులో ఉంచాలని, రెగ్యులర్ డాక్టర్లను నియమించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టాఫ్ నర్సుల 14 పోస్టులు ఉండగా ప్రస్తుతం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, దీంతో వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. రాత్రి వేళల్లో కూడా డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి మండల ప్రజల ఆరోగ్య హక్కును ప్రభుత్వం కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్ నాయక్, అచ్చంపేట మండల కార్యదర్శి సైదులు, సీపీఎం సీనియర్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**పెబ్బేరు, జూన్ 30 (జనంసాక్షి):** పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గణేష్ ను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు సన్మానించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిషనర్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్ల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

**మున్సిపల్ కమిషనర్ గణేష్ మాట్లాడుతూ..** పాలకవర్గం సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జమ్మలమ్మ శివ సాయి తాటికొండ కృష్ణ ఫరీదా షకీల్ భాగ్య లక్ష్మి శివ సిబ్బంది పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి..

**- పాఠశాల విద్యార్థుల ఆటపాటలతో..**

**- కొమిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు సుధారాణికి, ఘన వీడ్కోలు**

**- తహసీల్దార్ మల్లికార్జునరావు, ఎంఈఓ విద్యఅధికారి, జనార్ధన్ ప్రశంసలు**



**గండిడ్, జూన్ 30 (జనంసాక్షి):** మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మంగళవారం పదవీ విరమణ చేశారు.ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కలిసి ఆమెకు ఆత్మీయంగా ఘన వీడ్కోలు పలికారు. విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి,తమఅభిమాన గురువుకు భావోద్వేగపూరితంగా వీడ్కోలు చెప్పారు.పాఠశాల ప్రాంగణం ఆప్యాయతతో నిండిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ మల్లికార్జునరావు, మండల విద్యాధికారి జనార్ధన్ హాజరై సుధారాణిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని పేర్కొన్నారు. ఆమె అందించిన సేవలు విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగానే ఉపాధ్యాయుడు కూడా ఒక దశలో పదవీ విరమణ పొందాల్సిఉంటుందని,అయితే సేవాభావం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా, సుధారాణి మాట్లాడుతూ.. తన ఉద్యోగ జీవితంలో సహకరించిన విద్యాశాఖ అధికారులు సహచర ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.తాను ఎక్కడ పని చేసినా విద్యార్థుల అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని విధులు నిర్వర్తించానని చెప్పారు. తనకు అందించిన ఆత్మీయ సన్మానం జీవితాంతం మరువలేనిదని భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు,పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు తదితరులు పాల్గొని సుధారాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, దొంగల సుజాత, పిఆర్‌టియు, జిల్లా అధ్యక్షుడు మధుమోహన్ యాదవ్,పిఆర్ టియు జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి,టీఎస్ సీపీఎస్, జిల్లా అధ్యక్షుడు కేఎం చంద్రకాంత్, టీఎస్ యుటిఎఫ్ శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్, మండల కార్యదర్శి బోరుకృష్ణయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఐపిఎస్ భద్రతను వెంటనే పునరుద్ధరించాలి



**వెల్దండ, జూన్ 30 (జనంసాక్షి) :** మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు జంగిలి నిరంజన్, ముక్తాల శేఖర్ ముదిరాజ్ జంగిలి యాదగిరిలు డిమాండ్ చేశారు. మంగళవారం వెల్దండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆరోపించారు.ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నాయకులకు భద్రత కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్,అన్వర్,మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గూడెం గ్రామ అభివృద్ధికి 18 లక్షలు నిధులు మంజూరు

**- గ్రామాభివృద్ధికి మరో ముందడుగు**



**బెజ్జంకి, జూన్ 30, (జనంసాక్షి):** మండలంలోని గూడెం గ్రామానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.18 లక్షల సీసీ రోడ్డు నిధులు మంజూరుకావడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గూడెం గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామానికి నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేక కృషి చేసిన కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కు,సహకరించిన మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్ కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడి,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు గ్రామప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని శ్రీకాంత్ అన్నారు.

## పోతేపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**వెల్దండ, జూన్ 30 (జనంసాక్షి):** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో కామినేని ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ ప్రారంభించారు.ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.డాక్టర్ సాత్విక ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 220 మంది హాజరయ్యారు. ఇందులో భాగంగా అన్ని ఆరోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. సందర్భంగా సర్పంచ్ కొండల్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే దేవేందర్ రావు,ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మరి. అశోక్ కుమార్ యూ బాలు వావిళ్ళ కొండల్ యాదవ్, ఉడుత శివ యాదవ్ ఆ శివ కుమార్ దగ్గర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్తాపూర్ వాసికి డాక్టరేట్...



**ఇటిక్యాల, జూన్ 30 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం యాక్తాపూర్ గ్రామవాసి రాజ్‌కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.. వివరాలు ఇలా ఉన్నాయి. యాక్తాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్. రాణెమ్మల రెండవ కుమారుడు కె. రాజ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జువాలజి విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. రాజ్ కుమార్ "బయోడిగ్రేడేషన్ స్టడీస్ ఆన్ చికెన్ ఫెదర్ బై ఎంప్లాయింగ్ ఏ నావెల్ స్ట్రెయిన్ ఆఫ్ బాసిల్లస్ ట్రాపికస్ అండ్ ఇట్స్ క్యారెక్టరైజేషన్"అనే అంశం పై జరిపిన పరిశోధనలకు గాను ప్రొఫెసర్ జే. వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో పరిశోధన ఫలితాలను రాబట్టడంతో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రకటించింది. యాక్తాపూర్ గ్రామం నుండి అత్యున్నతమైన డాక్టరేట్ డిగ్రీ పొందిన రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక తన తండ్రి ప్రభాకర్. తల్లి రాణెమ్మల కృషి ఎంతో ఉందని, వారి కష్టం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఉచిత కంటి శిబిరంలో 88 మందికి కంటి పరీక్షలు

**- 38 మందికి కంటి ఆపరేషన్లు**



**నాగర్ కర్నూల్, జూన్ 30 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 88మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 38మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లోలయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు, మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు ప్రతి రోజు నిత్య భోజనంలో విటమిన్- ఏ,కూడిన క్యారెట్, ఆకుకూరలు, చేపలు, ఆహార పదార్థాలు అధిక మొత్తంలో తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి పి. సుకుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి. శ్రీనివాస్ , ఆర్ బి ఎస్ కే వైద్యులు డా.సురేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి పండుగ

**- ముఖ్యఅతిథిగా హాజరైన కల్వకుర్తి శాసనసభ్యులు : కసిరెడ్డి నారాయణరెడ్డి**



**వెల్దండ, జూన్ 30 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు పార్వతి రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేశులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపతిరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రాచూర్ సర్పంచి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ లింగం, ఎల్లమ్మ కమిటీ సభ్యులు కృష్ణ, లింగం, రామస్వామి, అంజయ్య, శేఖర్, రాములు, రామకృష్ణ, గెల్వెయ్య, జంగయ్య గుండాల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## సొంత ఖర్చులతో రోడ్డు పనులు ప్రారంభం

**- సీతారాం తండాలో 4వార్డ్ మెంబర్ అజ్మీర లాల్ సింగ్**



**కొల్చారం, జూన్ 30(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని తుకారాం తండాలో నాలుగో వార్డ్ మెంబర్ అజ్మీర లాల్ సింగ్ తన సొంత ఖర్చులతో గమ్యాకుంట నుండి పలుగుతాండ వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. రోడ్డు పనులు ప్రారంభించి నందుకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తాండ నాయకులైన మాలోత్ మాన్సింగ్, మాలోత్ దీప్లా, అజ్మీర మదన్, నూనవత్ కిషన్, నునావత్ నవీన్, నూనవత్ శ్రీకాంత్, అజ్మీరా రవి, అజ్మీర నవీన్, బాలయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో ఎమ్మెల్యే కు క్షీరాభిషేకం



**పాపన్నపేట, జూన్ 30 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్త గుర్తింపు పొందిన మెతుకు సీమలోని ఏడుపాయల పర్యాటకాభివృద్ధి కొరకు సోమవారం పర్యాటక అభివృద్ధి సంస్థ టీజీటీడీసీ ద్వారా ఏకో ఫ్రెండ్లీ 12 కాటేజీల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 7 కోట్లు మంజూరు చేయడంతో హస్తం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో.. సర్పంచులు, నాయకులతో కలిసి వనదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హరిత టూరిజం ఆధ్వర్యంలో కాటేజీ పనులు,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన అనంతరం టూరిజం శాఖ ఆధ్వర్యంలో 12 కాటేజీలు వచ్చాయన్నారు. అటవీ శాఖ అనుమతులు రాగానే రూ. 35 కోట్లతో ఏడుపాయల కమన్ నుండి రోడ్డు పనులు ప్రారంభమవుతయన్నారు. మెతుకు సీమ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు,మంత్రులు జూపల్లి కృష్ణ రావు,దామోదర్ రాజనర్సింహ,వివేక్ వెంకట స్వామి,రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంత రావు,సీఎం, ప్రభుత్వంకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎడ్ల లాగుడు పోటీల్లో అంజన్నప్ప ఎడ్ల జతకు ప్రథమ బహుమతి



**కేటీదొడ్డి, జూన్ 30(జనంసాక్షి):** ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని నిర్వహించిన ఎడ్ల బండ్ల లాగుడు పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ పోటీల్లో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తమ ఎడ్ల జతలతో పాల్గొని సందడి చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో విజేత నిలిచిన ఎడ్ల జతల వివరాల ను నిర్వాహకులు ప్రకటించారు. పోటీలలో బలగేరి అంజన్నప్ప గారి ఎడ్ల జత అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రూ. 3,016 నగదు బహుమతిని గెలుచుకుంది. అలాగే, బలగేరికే ఎలకంటి గారి ఎడ్ల జత ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 2,016 బహుమతిని సొంతం చేసుకుంది. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కురువ సురేష్ గారి ఎడ్ల జత తృతీయ స్థానాన్ని దక్కించుకుని రూ. 1,516నగదు బహుమతిని సాధించింది. విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు గ్రామ పెద్దలు, నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**చేర్యాల, జూన్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వార్డు సభ్యుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్ర అతికం రాజశేఖర్ గౌడ్,అధ్యక్షులు అందె బీరన్న అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో అవలంబించిన విధంగా వార్డు సభ్యులకు గౌరవ వేతనం, ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్, 25లక్షలు చనిపోయిన వార్డు సభ్యులకు నష్టపరిహారం 20లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారని ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం న్యాయం



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుముల నవీన్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి సందగిరి వెంకటేష్, ఆంజనేయులు, రాష్ట్రాధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోట పెంచండి ఆర్థిక లాభాలు పొందండి

**- ఉద్యానవన శాఖ అధికారి విజయ్ భాస్కర్**



**వీపనగండ్ల, జూన్ 30 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని సంపత్‌రావుపల్లి గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు శ్రీహరి రావు తన వ్యవసాయ పొలంలో 27 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయిల్ పామ్ మొక్కను నాటి నీరు పోసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ బోరు లేదా బావి వంటి సాగునీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ నాటిన మూడు సంవత్సరాల తర్వాత పంట కోత ప్రారంభమవుతుందని, నెలకు రెండుసార్లు గెలల కోత చేపట్టవచ్చని చెప్పారు. ఒకసారి నాటిన ఆయిల్ పామ్ తోటలు 25 నుంచి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడిని అందించి రైతులకు స్థిరమైన ఆదాయ వనరుగా నిలుస్తాయని వివరించారు. ఆయిల్ పామ్ చట్టం-1993 ప్రకారం ప్రభుత్వం గుర్తించిన కంపెనీలు రైతులు ఉత్పత్తి చేసిన తాజా పండ్ల గెలలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తాయని, మార్కెటింగ్ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఒక ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సాంకేతిక సూచనలు, సలహాలు అందిస్తూ పంట నిర్వహణలో సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు మొక్కలు, డ్రిప్ సేద్య పరికరాలపై 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్, అంతర పంటల నిర్వహణ కోసం ఎకరానికి రూ. 4,200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ప్రోత్సాహక నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా రైతు శ్రీహరి రావు మాట్లాడుతూ గతంలో వరి సాగులో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలను పరిశీలించి లాభదాయకతపై నమ్మకం ఏర్పడటంతో 27 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన కంపెనీలు సకాలంలో గెలలను కొనుగోలు చేస్తున్నందున మార్కెటింగ్ సమస్యలు లేవని, సాగునీటి వసతి ఉన్న రైతులందరూ ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్‌రావుపల్లి సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ నాగముని, ఉద్యాన అధికారి కృష్ణయ్య, ప్రీ యూనిక్ ఏరియా మేనేజర్ కెథన్ రెడ్డి, ఉద్యాన విస్తరణ అధికారి శిరీష, క్లస్టర్ ఆఫీసర్ మహేష్‌తో పాటు సంపత్‌రావుపల్లి, తుంముకుంట గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో సిపిఎం పార్టీని పటిష్టం చేయండి

**- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**పెబ్బేరు, జూన్ 30 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం వనపర్తి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు చివరి రోజు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... సిపిఎం పార్టీని గ్రామస్థాయిలో పటిష్టంగా చేసేందుకు సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మరియు ఆసుపత్రులను సందర్శించి వాటిలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వంపేద ప్రజలకు మెరుగైన విద్య,వైద్యం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బార్,డి.బాల్ రెడ్డి, మండ్ల రాజు,జి.ఎస్ గోపి,జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ఎన్ రమేష్,మేకల ఆంజనేయులు,ఎస్ రాజు,మహబూబ్ పాషా, గోపాల్ దిన్నె,తెల్ల రాళ్లపల్లి గ్రామ సర్పంచులు దొడ్డ కవిత,జంబులయ్య, అమరచింత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజయ్, సిపిఎం మండల నాయకులు జి.బాలయ్య, ఆర్.భాస్కర్, దేవన్న, జయరామ్, ఉషన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన ఓటు.. మన బాధ్యత

**- ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి : బీఆర్ఎస్ నాయకులు**



**వనపర్తి రూరల్, జూన్ 30, (జనంసాక్షి):** ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని 15,19 వార్డుల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ఎలు), ప్రజా ప్రతినిధులతో మాట్లాడిన నాయకులు పలు సూచనలు చేశారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన వారందరూ తమ వివరాలను సరిచేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటరు తన ఓటును కాపాడుకునే బాధ్యతను గుర్తించి సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని వారు కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రక్రియను సమీక్షిస్తూ ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ మురళీ సాగర్, మాజీ కౌన్సిలర్లు ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, ఇంతియాజ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ విద్యార్థులు అప్రమత్తం కావాలి...

**- జూలై 2లోపు సెల్ఫ్ రిపోర్టింగ్, జూలై 4లోపు కళాశాల రిపోర్టింగ్ తప్పనిసరి**

**- ప్రిన్సిపాల్ డా.పి.రాములు**



**నాగర్ కర్నూల్, జూన్ 30 (జనంసాక్షి):** బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు నిర్ణీత గడువులోపు సెల్ఫ్ రిపోర్టింగ్ మరియు కళాశాల రిపోర్టింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోస్త్ మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 2, 2026లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. గడువు ముగిసిన అనంతరం సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉండదని, అందువల్ల విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. అదేవిధంగా, మొదటి, రెండో మరియు మూడో విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 4, 2026లోపు కళాశాలకు స్వయంగా హాజరై కాలేజ్ కన్ఫర్మేషన్ (సిసి) ఓటీపీ ధృవీకరణ పూర్తి చేసి తమ ప్రవేశాన్ని ఖరారు చేసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులోపు కళాశాలలో రిపోర్టింగ్ పూర్తి చేయని విద్యార్థులు తమకు కేటాయించిన సీటును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు తమ అసలు విద్యార్హత ధ్రువపత్రాలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టిసి), మార్కుల మెమోలు, అవసరమైన ఇతర పత్రాలతో కళాశాలకు హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. పి. రాములు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ

**-కుటుంబంతో ఆనందంగా,ఆరోగ్యంగా శేషజీవితాన్ని గడపాలి**

**- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ,జూన్ 30(జనంసాక్షి);** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ కుటుంబం కంటే సమాజానికే ఎక్కువ సమయం కేటాయించి సేవలందించే వారు పోలీసులేనని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందమైన జీవితాన్ని కొనసాగించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అవుతున్న సివిల్ ఎస్సై చంద్రశేఖర్, సివిల్ హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య గౌడ్ ,ఎ.ఆర్.హెడ్ క్వార్టర్స్ నుండి ఎ.ఆర్.ఎస్సై. రాజశేఖర్ రెడ్డి, ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ యల్ల శివాచారిలను జిల్లా ఎస్పీ పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఈ అధికారులు ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో అనేక సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించడం పోలీస్ సేవా తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవం, క్రమశిక్షణ, సేవాభావం రాబోయే తరం పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. పోలీసు అధికారులు తమ విధులను విజయవంతంగా నిర్వర్తించడంలో వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ యోగ, వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ ఆనందంగా జీవించాలని సూచించారు. అలాగే తమ అనుభవాన్ని కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలకు మార్గదర్శకంగా అందిస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. రిటైర్మెంట్‌తో పోలీస్ శాఖతో అనుబంధం ముగిసిపోదని, శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సతీష్ కుమార్, ఎ.ఆర్. డీఎస్పీ టి.నరేందర్ రావు, ఆర్.ఐ అడ్మిన్ నరేష్, గద్వాల టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్, సీసీఎస్ ఎస్సై కృష్ణదేవ, సిబ్బంది, ఉద్యోగవిరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయండి



**మహబూబ్‌నగర్ రూరల్, జూన్30 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో నూతనంగా గర్ల్స్ బీసీ కళాశాల ఏర్పాటు చేయాలని నేడు డివైఎఫ్ఐ ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ రాము. మాట్లాడుతూ, జిల్లా కేంద్రం లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల మంది విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చాదువుకోవడానికి ముందు కొస్తున్నారు. కానీ జిల్లా కేంద్రంలో ఒకే బీసీ హాస్టల్ ఉండడం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబంది పడుతున్నారు. హాస్టల్ అడ్మిషన్స్ లేక విద్యార్థులు చదువుకు దూరం అయితున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి నూతన హాస్టల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ , ఏఐవైఎఫ్ మహేష్ బసవరాజ్.జిశాంత్. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీవో భవన నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

- నాణ్యతతో గడువులోపు పూర్తి చేయాలని ఆదేశం



రేవల్లి, జూన్ 30 (జనంసాక్షి): రేవల్లి మండలం తల్పునూరులో నిర్మిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి భవనం పనులను వనపర్తి అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు గడువులోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా భవన ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త



మిడ్జిల్, జూన్ 30 (జనంసాక్షి): మిడ్జిల్ మండల కేంద్రంలో ఈనెల 4వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న రాజ్యాంగ రచయిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి ఆర్ అంబేద్కర్. కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని విగ్రహాల ప్రతిష్ఠ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పరిశీలించారు. విగ్రహాల గిన్నెలను పకడ్బందీగా నిర్మించాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా విగ్రహాల ఏర్పాటులో పనులను జాప్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు వాహనాల పార్కింగ్ సీఎం కాన్వాయ్ కి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు అనంతరం తెలిపాడు స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్. సీఈఓ వెంకట్ రెడ్డి ఆర్డీవో నవీన్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఎమ్మార్వో రాఘవేందర్ రెడ్డి ఏఈ సత్య కృష్ణ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ ఎద్ల శంకర్ అల్వాల్ రెడ్డి బాలెడ్డి వెంకటయ్య సాయిలు మల్లికార్జున్ రెడ్డి ఆదాం రాము గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు

## వనపర్తిలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ గిరిజన నాయకులు



వనపర్తి, జూన్ 30 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలోపేతానికి మరో అడుగు పడింది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి వనపర్తి మండలంలోని చిట్యాల పడమటి తండాకు చెందిన గిరిజన నాయకులు బీజేపీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చిట్యాల పడమటి తండా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన శంకర్ నాయక్‌తో పాటు రవీందర్, రమేష్, హనుమంతు, హరావత్ మహేష్, మూడవత్ మహేష్ తదితరులు మంగళవారం వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. వనపర్తి మండల బీజేపీ గిరిజన నాయకులు వశీరాం నాయక్, రేద్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. జిల్లా నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు కల్పన, గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్, వనపర్తి మండల గిరిజన నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం. శేఖర్ 52వ జన్మదిన వేడుకలు



నాగర్‌కర్నూల్, జూన్ 30 (జనంసాక్షి): బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) నాగర్ కర్నూల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో, బిఎస్పీ రాష్ట్ర రథసారధి, రాష్ట్ర అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్ పేట్ ఇబ్రాం శేఖర్ 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, ఉమ్మడి జిల్లా జోన్ ఇంచార్జ్ లు - పార్టీ సీనియర్ నాయకులు బీసమోళ్ళ యోసేపు, అంతటి నాగన్నలు, పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనీ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీకి చెందిన 15మంది యువ నాయకులు రక్త దానం చేశారు. ఆ తదనంతరం జిల్లా కేంద్రంలో గల బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ఇబ్రాం. శేఖర్ దాదాపు రెండున్నర దశాబ్దాలుగా(25 సం.రాలుగా) తెలుగు నేలపై బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారని పేర్కొన్నారు. బాలాపూర్ గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన, బాలాపూర్ మున్సిపల్ లో కౌన్సిలర్ గా గెలిచినా, కార్పొరేటర్ గా గెలిచి బడంగ్ పేట్ డిప్యూటీ మేయర్ గా పూర్తి 5సం.రాలు పనిచేసిన బిఎస్పీ పార్టీనీ వదిలి పెట్టలేదని గుర్తు చేశారు. బహుజన వాదాన్ని సజీవంగా ఉంచుతున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు తీసుకున్న తరవాత రాష్ట్రములో బేహేన్ జీ మాయావతి ఆశీస్సులతో 120 కి పైగా వార్డ్ మెంబర్స్, 9 ఉప సర్పంచ్‌లు, 4సర్పంచ్‌లు, 2కార్పొరేటర్లను గెలిపించారని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రము సిద్ధించాక స్థానిక ఎన్నికల్లో కొంతకాలం ఏనుగు గుర్తు లేదని, ఇబ్రాం శేఖర్ రాష్ట్ర అధ్యక్షులు అయ్యాక ఏనుగు గుర్తును తీసుకుని వచ్చారని మాట్లాడారు. మాయావతి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రములో బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించే వరకూ విశ్రమించమనీ, బహుజనులు కూడా పార్టీలకు అతీతంగా ఏకం అయి బహుజన రాజ్యం తెచ్చుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మదుపు నాగేష్, జిల్లా ఈసీ మెంబర్ బాలు, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్‌లు కూసునూర్ శ్రీను, బాలనాగులు, అసెంబ్లీ అధ్యక్షులు పరుశరామ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, బిజినపల్లి, తాడూర్, తిమ్మాజీపేట్ మండలాల అధ్యక్షులు రాంచందర్, ఆంజనేయులు, శంకర్, నాయకులు అర్జున్, బి.ఆంజ నేయులు, బాలరాజు, మల్లేష్, రమేష్, విగ్నేష్, భరత్, శివ, విజయ్, బండి మధు, విద్యార్థి సంఘం రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన ఇద్దరు ఏఎస్సైలకు ఘన వీడ్కోలు

- విధి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని ప్రశంసించిన ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి): పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిబద్ధతతో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన వనపర్తి టౌన్ ఏఎస్సై శివపార్వతి, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై ప్రభాకర్ రెడ్డికి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఇద్దరినీ పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం కేవలం ఉపాధి కాదని, సమాజ భద్రత కోసం చేసే సేవా యజ్ఞమని అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్సై హోదా వరకు ఎదిగిన శివపార్వతి, ప్రభాకర్ రెడ్డిల సేవా ప్రస్థానం యువ పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ప్రభాకర్ రెడ్డి 1989లో, శివపార్వతి 1998లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుళ్లుగా సేవలు ప్రారంభించి, తమ కృషి, క్రమశిక్షణ, విధి నిర్వహణతో అంచెలంచెలుగా ఎదిగి ఏఎస్సై హోదా సాధించారని తెలిపారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల్, వనపర్తి ప్రాంతాలతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా సుదీర్ఘ సేవలు అందించడం వారి నిష్కళంక సేవలకు నిదర్శనమని ప్రశంసించారు. పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమే నని, సేవాభావానికి కాదని ఎస్పీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా విశ్రాంతి జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, పదవీ విరమణ అనంతరం అందాల్సిన జీపీఎఫ్, ఇన్సూరెన్స్ తదితర అన్ని ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, కార్యాలయ ఏఓ సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి టౌన్ ఎస్సై హరి ప్రసాద్, గోపాల్‌పేట ఎస్సై శశిధర్, పదవీ విరమణ పొందిన అధి కారుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి): మంగళవారం వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురో గతిని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ డీఈని పనుల పురోగతిపై ఆరా తీసిన కలెక్టర్, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా దేవస్థాన



చైర్మన్ రఘునాథాచార్యులు ఆలయ అభివృద్ధిలో భాగంగా అదనపు భవనాల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రతిపాదిత నిర్మాణాలకు సంబంధించి అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధంచేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అయ్యాలూరి రఘునాథాచార్యులు, ప్రధాన అర్చకులు సత్యం, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారా యణ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# వరుస కథనాలతో కదిలిన జిల్లా పంచాయతీ యంత్రాంగం

- అనుమతుల్లేని వెంచర్‌పై డీపీఓ హెచ్చరిక
- అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవు

**కొండాపూర్, జూన్ 30 (జనంసాక్షి):** వరుసగా వెలువడిన దినపత్రిక కథనాలు, ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు, స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు చేసిన లిఖితపూర్వక ఫిర్యాదుల నేపథ్యంలో కొండాపూర్ మండలం మల్యాపూర్ గ్రామ శివారులో అనుమతులు లేకుండా కొనసాగుతున్న వెంచర్ నిర్మాణాల పై జిల్లా పంచాయతీ యంత్రాంగం ఎట్టకేల కు స్పందించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మంగళ వారం క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. మల్యాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 158/ఈలో ఎకరం 8 గుంటల విస్తీర్ణంలో గత జనవరి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై గత ఆరు నెలలుగా వరుస కథనాలు ప్రచురితమవుతుండటంతో పాటు పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్ప టికీ సంబంధిత అధికారులు స్పందించకపోవ డంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అనంత రం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు తనిఖీ చేపట్టినట్లు తెలిసింది. అయితే అధికారులు వెంచర్ వద్దకు చేరుకున్న సమయంలో ప్రధాన గేట్లు మూసి ఉండటంతో లోపలికి ప్రవేశించకుండా బయట నుంచే పరిశీలించి ఫొటోలు తీసి వెళ్లడం స్థానికుల్లో అనుమానా లకు తావిచ్చింది. పూర్తిస్థాయిలో వెంచర్‌లోకి వెళ్లి తనిఖీ ఎందుకు నిర్వహించలేదనే ప్రశ్న లు వినిపిస్తున్నాయి.



**ఒక ఇంటి అనుమతితో వెంచర్ అభివృద్ధి..?**

గ్రామపంచాయతీ నుంచి కేవలం ఒక ఇంటి నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకుని, అదే ఆధారంగా వెంచర్‌కు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నా యి. ప్రస్తుతం ప్లాట్ల విక్రయాలు కూడా కొన సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం వెంచర్‌కు కనీసం 40 అడుగుల వెడల్పు గల ప్రధాన రహదారి ఉండాల్సి ఉండగా, గ్రామపంచాయతీ లేఅవు ట్ నుంచి కేవలం 20 అడుగుల రహదారినే అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తున్నట్లు ఆరోపణ లు వినిపిస్తున్నాయి.

**చట్టపరమైన చర్యలు తప్పవు: డీపీఓ**

ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ, అనుమతులు లేకుం డా చేపట్టిన వెంచర్ నిర్మాణాలు, నిబంధన లకు విరుద్ధంగా చేపట్టిన అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక సిద్ధంచేసి చట్టపరమైన చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమా లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.

**శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి**

వెంచర్ పరిశీలన అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను కూడా డీపీఓ పరిశీ లించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెత్త సేక రణ, డ్రైనేజీ శుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమా లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎల్పీఓ అనిత, ఎంపీఓ రాజ్‌కుమా ర్, పంచాయతీ కార్యదర్శి బలరాం తదితరు లు పాల్గొన్నారు.

**చర్యలు ఉంటాయా.. నోటీసులతోనే సరిపెడతారా?**

వరుస కథనాల నేపథ్యంలో జిల్లా పంచాయతీ యంత్రాంగం స్పందించడం గమనార్హంగా మారింది. అయితే తనిఖీలతోనే పరిమితం కాకుండా అనుమతుల్లేని వెంచర్‌పై నిజంగా కఠిన చర్యలు తీసుకుంటారా? లేక నోటీ సులు జారీ చేసి వ్యవహారాన్ని ముగిస్తారా? అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాం శంగా మారింది. అధికారులు తీసుకునే తదుపరి చర్యలపై గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్ కర్నూల్, జూన్ 30 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన ఏ.చంద్రారెడ్డి ఎస్ఐ 2 కొల్లాపూర్ పోలీస్ స్టేషన్, ఎన్. శ్రీనివాస్ ఏఎస్ఐ అచ్చంపేట పోలీస్ స్టేషన్, టి. రమేష్ ఏఎస్ఐ సిద్దాపూర్ పోలీస్ స్టేషన్, జానీమియా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నాగర్‌కర్నూల్‌లు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం ఎన్నో సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పోలీసుశాఖలో మీరు అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. మీ వృత్తి జీవితంలో సాధించిన విజయాలు, సంపాదించిన గౌరవం, ప్రజల అభిమానమే మీ సేవలకు నిదర్శనం. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు మాత్రమే, జీవితానికి కాదు. ఇకపై మీరు మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి ఎన్. వెంకటేశ్వర్లు, సీసీఎస్ సీఐ శంకర్, ఆర్ఐ అడ్మిన్ జగన్, ఏవో కృష్ణయ్య, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, ఎస్బి ఎస్ఐ పర్వతాలు, సీసీ బాలరాజు, పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు ఏఎస్ఐ గునవర్ధన్ పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకులు ఉపాధ్యాయులు



**చేర్యాల, జూన్ 30 (జనంసాక్షి) :** జడ్పీహెచ్ఎస్ ముస్త్యాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి పందిరి పద్మలత ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల బృందం పాల్గొని వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పద్మలత మేడం సేవలు నిశ్వరదమైనవి. తన ఉద్యోగ కాలంలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో పనిచేశారు. వారు ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాలలో చదువు చెప్పి ప్రధానోపాధ్యాయురాలుగా పదవి విరమణ చేయడం సంతోషంగా ఉందని. వారి శేష జీవితం తన కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని భవిష్యత్తులో సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్ల పరిశీలన



అనంతరం ఉర్కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని సందర్శించి, ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ప్రతిపాదించే హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, హెలికాప్టర్ దిగిన అనంతరం కాన్వాయ్ రాకపోకలకు అవసరమైన రహదారుల పరిస్థితి, బ్యారికేడింగ్, పోలీసు బందోబస్తు, అగ్నిమాపక, అంబులెన్స్ తదితర అత్యవసర సేవల ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించి తగిన సూచనలు చేశారు.పర్యటనలో భాగంగా ఉర్కొండ మండలంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి అధికారుల కార్యాలయ సముదాయం నిర్మాణానికి, నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలను కూడా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా అన్ని మౌలిక వసతులతో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థల సేకరణ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ఉర్కొండ రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదని, ప్రతి శాఖ అధికారి పూర్తి బాధ్యతతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అప్పగించిన పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, పచ్చదనం రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధాన రహదారులు, గ్రామ వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, ఆలయ పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. మొక్కలు నాటడం, రహదారుల వెంట చెత్త తొలగించడం, కాలువల శుభ్రత, తాగునీటి వసతుల మెరుగుదల వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు యూరియా, విత్తనాల కొరత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం మండలంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, విత్తనాల సరఫరా పరిస్థితి పై మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల కు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఆలయ పరిసరాలు, హెలిప్యాడ్, ప్రయాణ మార్గా లు, సభా ప్రాంగణం తదితర ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, జిల్లా ఏడి సర్వేయర్ గిరిధర్, ఉర్కొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ రేణుక మాత ఆలయాన్ని దర్శించుకున్న ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం, జూన్ 30 (జనంసాక్షి):** కొల్చారం మండలం అంసాన్‌పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి కళ్యాణ మహోత్సవానికి గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అమ్మవారి దర్శనం అనంతరం గౌడ సంఘం సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు నూతన గుడి నిర్మాణ సందర్భంగా తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయం అందజేశారని గుడి నిర్వాహకులు తెలిపారు.

# సీసీ రోడ్డు వేసి.. కల్వర్టు గుంతను వదిలేశారు

- ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న అసంపూర్తి నిర్మాణం



**సంగారెడ్డి, జూన్ 30 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట ఫిల్టర్ బెడ్ సిసి రోడ్డు నిర్మాణ పనులను నిర్మిం చిన సీసీ రహదారిపై కల్వర్టు పైప్ లైన్ గుంతను పూడ్చకుండా, రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. రహదారి ఒక వైపు పెద్ద గుంత తెరిచి ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ, కల్వర్టు పనులను అసంపూ ర్తిగా వదిలేయడంతో గుంత వద్ద కేవలం కొమ్మలు వేసి హెచ్చరికగా ఉంచారు. అయితే రాత్రి వేళల్లో లేదా వర్షాల సమయంలో ఈ గుంత కనిపించక వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, , పాదచారులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాద భయం నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే గుంతను పూడ్చి, నిర్మాణాన్ని పూర్తిచేసి రహదారిని సురక్షితంగా మార్చా లని స్థానికులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత

- ప్రజలు వాట్సాప్ లో సమస్యలను తెలిపినా పరిష్కరించాలి
- ప్రజా పాలనతో పౌరులకు పారదర్శక సేవలందించాలి
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి
- రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు








గద్వాల నడిగడ్డ, జూన్ 30(జనంసాక్షి); ఇందిరమ్మ రాజ్యమే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి అధికారులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మంత్రికి శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రి మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది మంది దివ్యాంగులకు త్రిచక్రవాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసినా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు సేవకులుగా ఉండి పని చేస్తేనే ప్రజా పాలనకు సార్ధకత ఉంటుందన్నారు. ఏ స్థాయి వ్యక్తులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వారిని గౌరవప్రదంగా ఆహ్వానించి, సావధానంగా వారు చెప్పేది విని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి ప్రజలకు కమ్యూనికేషన్ పెరిగేందుకు హెల్ప్ డెస్క్ మాదిరి రెండు ఫోన్ నెంబర్స్ కేటాయించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల వారీగా సంబంధిత అధికారులు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా పరిష్కరించి సంబంధిత ప్రజలకు లబ్ది చేకూరేలా పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్లస్టర్ల వారీగా ఏఈవోలు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు రైతుల ఫోన్ నెంబర్లతో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగ విశేషాలను షేర్ చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగైదు టీఎంసీలకు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అమృత్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన తాగునీటి పనులను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతల నివారణకు మహిళ, రైతు సంఘాలను భాగస్వాములను చేస్తూ ప్రజలకు అవగాహన కలిగేలా సాంస్కృతిక శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే కాక అక్కడ సిబ్బంది మెరుగైన పని తీరు కనబరిచేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తమ అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో రూ.10 కోట్ల నిధుల అంచనాతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు పూర్తయ్యేందుకు అవసరమైన అదనపు నిధులను మంజూరు చేయించి త్వరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మొదట పంపు హౌస్‌ల నిర్మాణం పూర్తిచేస్తే గద్వాల పట్టణానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడానికి వీలవుతుందన్నారు. జిల్లాలో పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులతో కలిసి ముందుకెళ్తున్నానన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సంస్థ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ జిల్లాలో అమ్మాయిలు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు ఉండరాదు అంటే పెద్ద ఎత్తున జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. జిల్లాలో గొర్రెల కాపరులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలన్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు హనుమంతు, దొడ్డప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నిర్మలా జగ్గారెడ్డి

- టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి
- రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- సంగారెడ్డి జిల్లాలో 2,42,753 మంది రైతులకు లబ్ధి
- రూ.125.83 కోట్ల ఆర్థిక సహాయం విడుదల






సంగారెడ్డి జూన్ 30 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' వానాకాలం--2026 వాయిదా తొలి విడత నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డి పల్లి లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సంగారెడ్డి టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ విడతలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 2 ఎకరాల వరకు వ్యవసాయ భూమి కలిగిన 2,42,753 మంది అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రూ.125.83 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, వానాకాలం సాగు పనులు మొదలవుతున్న తరుణంలో రైతులకు పెట్టుబడి సాయం అందించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఈ నిధులు జిల్లాలోని రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.

**పారదర్శకంగా నిధుల జమ : జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..** జిల్లా వ్యాప్తంగా అర్హులైన 2.42 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతున్నాయని తెలిపారు. అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, రైతులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరిహద్దులో చెత్త పారవేత

- అడ్డుకున్న రైతులు, యువత
- ఇరువురి వద్ద ఘర్షణ వాతావరణం
- పరిశీలించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు



న్యాల్‌కల్, జూన్ 30, (జనంసాక్షి) : తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, సంగారెడ్డి జిల్లా, న్యాల్‌కల్ మండలం, మల్గి గ్రామ శివారులోని బీటీ రోడ్డు, ఓ మతానికి చెందిన ప్రధాన కూడలి ఆవరణలో పదుల సంఖ్యలో చెత్త కుప్పలు వేయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. మంగళవారం ఉదయం బీదర్ మున్సిపల్ కార్యాలయానికి చెందిన పదుల సంఖ్యలో ఉన్న వాహనాల్లో చెత్తను తీసుకువచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో చెత్తను పార వేసేందుకు వచ్చిన వాహనాలను స్థానిక రైతులు, యువకులు అడ్డుకున్నారు. బీదర్ కు చెందిన చెత్త వాహనాల చోదకులు, మున్సిపల్ సిబ్బంది, పలువురు.. మల్గి గ్రామానికి చెందిన యువకులు, రైతులతో వాగ్వాదానికి దిగడంతో.. ఒక్కసారిగా ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఏం చేసుకుంటారో.. చేసుకోండి అంటూ.. రోడ్డుపైనే కుప్పలు కుప్పలుగా చెత్తను పార వేశారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ ప్రభులు ఆదేశం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, స్థానిక ఎస్సై సుజిత్, పోలీస్ సిబ్బందితో కలిసి సమస్యాత్మక ప్రదేశాన్ని పరిశీలించారు. వాహనాల రాకపోకలకు నిలిచే విధంగా రోడ్డుపై వేసిన చెత్తను కొంతమేరకు తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. రైతులకు, స్థానిక ప్రజానీకానికి ఇబ్బంది కలిగించే చెత్త, మురుగు, వ్యర్థాలను తమ ప్రాంతంలో పారవేస్తే చూస్తూ ప్రతిఘటిస్తామని స్థానిక రైతులు, యువకులు హెచ్చరించారు.



## బుడగ జంగాల నర్సింలు ఆయన కుటుంబంపై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలి

**ధారూర్ జూన్ 30 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని బుడగ జంగాల నర్సింలు సాయంత్రం 7గంటలకు తన బర్రెను వెతకడానికి రైతు వేదిక వద్ద నుంచి వెళుతుండగా నరసింహులు పై ఆయన కుటుంబ సభ్యులపై దాడి చేసిన 01:చోట్య తండ్రి మహమ్మద్. 02:శివ తల్లి రాజ్యమని. 03:నప్పు తండ్రి మహమ్మద్.నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు త్రీ నాట్ సెవెన్ టు మర్డర్ కేసులు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం కెవిపిఎస్ బుడగ జంగం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఉన్న బుడగ సంఘం భాదితుల కుటుంబాలను పరామర్శించి గాయాల పాలైన నర్సింలు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించగా పోలీసులు బుడగ జంగాల పిర్యాదు తీసుకోకుండా ఆపోజిట్ వ్యక్తుల పిర్యాదు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ బుడగ జంగాలను పోలీసులు పోలీస్ స్టేషన్ లో బంధించి భోజనం పెట్టకుండా మానవత్వం మరిచి ఇబ్బందులకు గురిచేసిన ధారూర్ ఎస్ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకొని దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ చేయనిచో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు.పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి ఒక్క న్యాయం చేస్తునారని మండిపడ్డారు.ఇలాంటి పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కెవిపిఎస్ రైతు సంఘం నాయకులు సుదర్శన్, మైపాలు, లాలయ్య, లక్ష్మయ్య, నర్సింలు, అశోకు, లాలయ్య, శ్రీను, చంద్రమ్మ, అనిల్, రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలు



**కొడంగల్ జూన్ 30 ( జనం సాక్షి):**కొడంగల్ పట్టణ కేంద్రంలో బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలు బీఎస్పీ కొడంగల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఇంచార్జి యు.రమేష్ బాబు నివాసంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెనో జరుపుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీలు యు. రమేష్ బాబు,కాశీనాథ్ తాలూకా ఇన్చార్జిలు వెంకటేశం ,తాలూక వైస్ ప్రెసిడెంట్ అశోక్ ,కొడంగల్ టౌన్ జనరల్ సెక్రెటరీ సాయిలు, మల్కప్ప కొడంగల్ టౌన్ ఉపాధ్యక్షులు మరియు చిల్మల్ మైలరం టౌన్ అధ్యక్షులు అంజలయ్య పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపును ఖండిస్తూ నేడు నిరసన



**చేవెళ్ల, జూన్ 30 (జనంసాక్షి)** మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం భద్రత తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని చేవెళ్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చందు అన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... భద్రత తగ్గింపు నిర్ణయాన్ని నిరసిస్తూ నేడు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల కంటెస్టెడ్ ఎంపీ బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.విజయార్య క్షత్రియ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ప్రజా నాయకుల భద్రతతో పాటు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, రాజ్యాంగవాదులు, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు.

# హైకోర్టు ఆదేశాలను అమలు చేసి ప్లాట్ల కబ్జా చర్యలు నిలిపివేయాలి

### తెలంగాణ జనసమితి



**శంషాబాద్, జూన్30 (జనంసాక్షి) :** టీజీఐఐసీ అధికారులు హార్డ్‌వేర్ పార్కు పేరుతో ప్రైవేట్ ప్లాట్లను అక్రమంగా కబ్జా చేసే చర్యలను వెంటనే విరమించుకోవాలని తెలంగాణ జనసమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దార సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిబట్ల గ్రామంలోని సర్వే నెం.67లో దాదాపు 300 ప్లాట్లకు సంబంధించి తెలంగాణ హైకోర్టు డబ్ల్యూ పి నెం.27809/2018లో ఇచ్చిన ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రహరీ గోడ నిర్మించడం, ఇనుప గేట్లు ఏర్పాటు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను గౌరవించకుండా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని, న్యాయవ్యవస్థను అవమానించే చర్యగా భావిస్తున్నామని విమర్శించారు. జీవితకాల పొదుపుతో చిన్న, మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేసిన ప్లాట్లను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేసి, హైకోర్టు ఆదేశాలను యథావిధిగా అమలు చేసి ప్లాట్ యజమానుల హక్కులను పరిరక్షించాలని కోరారు.లేనిపక్షంలో బాధిత ప్లాట్ యజమానులతో కలిసి తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో చట్టబద్ధమైన ప్రజా ఉద్యమాన్ని చేపట్టి, న్యాయం కోసం అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం

- పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ
- తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్

**తలకొండపల్లి జూన్ 30(జనంసాక్షి):** సమాజంలో పరిశుభ్రతను ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అమోఘం అని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ అన్నారు.మంగళవారం పంచాయితీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులైన కొబ్బరి నూనె,సబ్బులు,పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రతిరోజు తెల్లవారుజామునే గ్రామ పుర విధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు.వారి శ్రమ వల్లే గ్రామం శుభ్రంగా ఉండగలుగుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్,తిరుమణి రవి గౌడ్,తోట మల్లేష్,పంచాయితీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసం పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలి


- నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసమే ఐక్యత ఫౌండేషన్ సేవలు
- ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఎస్ఐ,కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు..
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి జూన్ 30(జనంసాక్షి):** జీవితంలో మొదటి అడుగు పడటం అనేది చాలా ముఖ్యమని,లక్ష్యం కోసం పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఎస్ఐ,కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.గత 70 రోజులుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించారు.రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.శిక్షణతో పాటు క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని,ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని,ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు,శారీరక దృఢత్వం,సమయపాలన,నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు.అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా,ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం,నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో కూడా ఐక్యత



ఫౌండేషన్ ఆధ్వర్యంలో “స్కిల్ ఫ్యాక్టరీ”ద్వారా ఏఐ,ఐటీ,భాషా నైపుణ్యాలు,ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి,కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.”ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి”అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని,యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారుమయంగా నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ..ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వనాథ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,లతో పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొండూపల్లిలో ప్రభుత్వ భూమికి బోర్డు ఏర్పాటు




**శంషాబాద్,జూన్30(జనంసాక్షి) :** గత కొన్ని రోజులుగా తొండూపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలు చేపట్టిన పోరాటానికి ఫలితంగా, మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వే నెం.163లోని ప్రభుత్వ భూమికి అధికారికంగా బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని గుర్తించి బోర్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే ఆయా సర్వే నంబర్ల పరిధిలో ఎన్ని ప్లాట్లు లేదా స్థలాలు అక్రమ ఆక్రమణకు గురయ్యాయి, ఇప్పటివరకు ఎన్ని ఆక్రమణలను అధికారులు గుర్తించారు, వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టనున్నారనే పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఈ అంశాలపై అధికారులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.



## బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

### బాధిత కుటుంబానికి రూ.33 వేలు అందజేత

**తలకొండపల్లి జూన్ 30(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ఓర్సు శ్రీశైలం సోదరుడు ఓర్సు రాజు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు సామాజిక బాధ్యతతో భారతీయ జనతా పార్టీ చంద్రధన గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు కలిసి బాధిత రాజు కుటుంబానికి రూ,33 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఓర్సు రాజు కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రధన గ్రామ బీజేపీ నాయకులు భగవంతు,సుభాష్,మాజీ వార్డు సభ్యులు ఎద్దుల వెంకటేష్,రాజు యాదవ్,ముసలి శాంతులు,కృష్ణవేణి,కుమ్మరి శేఖర్,వాల్లది శేఖర్,ఎరుగుమోను జంగయ్య,బోదాసు శంకర్,అయ్యప్ప చారి,నార్ల శేఖర్,కుమ్మరి మల్లేష్,మారమని మల్లేష్,మట్ట తిరుపతయ్య,ఫాలాది పాండు,నరసింహ,ఓర్సు శ్రీశైలం,బాధిత కుటుంబ సభ్యులు,భాజపా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కారును అడ్డగించి బెదిరింపులు

### ఇద్దరిపై ఘట్‌కేసర్ పోలీసుల కేసు నమోదు



**ఘట్‌కేసర్, జూన్ 30 (జనంసాక్షి) :** వరంగల్ నుంచి హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి కారులో వస్తున్న వ్యక్తిని అడ్డగించి బెదిరింపులకు పాల్పడిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్‌కు చెందిన బోడు సాయి కుమార్ ఈ నెల 21వ తేదీ సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి తన హోండా అమేజ్ కారులో వరంగల్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో బీబీనగర్ నుంచి ఘట్‌కేసర్ వైపు వస్తుండగా, పల్సర్ ఎన్ఎస్ 200 బైక్‌పై మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అత్యంత నిర్లక్ష్యంగా, ప్రమాదకర రీతిలో కారును వెంబడించారు. అనంతరం ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారును అడ్డగించి, వాహనంపై చేతులతో కొడుతూ బాధితులను భయభ్రాంతులకు గురిచేశారు. అంతేకాకుండా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ ప్రాణహాని కలిగించే విధంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రహదారులపై ఇలాంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటమే ఎన్ఎస్‌యూఐ లక్ష్యం



**చేవెళ్ల, జూన్ 30 (జనంసాక్షి)** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు ఎండీ సమీరుద్దీన్ అన్నారు. మంగళవారం చేవెళ్లలోని బీజేఆర్ పారామెడికల్ కళాశాలలో విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమీరుద్దీన్ మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారం, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం కోసం ఎన్ఎస్‌యూఐ దేశవ్యాప్తంగా నిరంతరం ఉద్యమిస్తోందన్నారు. కళాశాలల్లో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం సంస్థ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల సాధనలో ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు ఎండీ ఇర్ఫాన్, జావీద్, అజర్, సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మామిళ్ల శ్రీనివాస్ పటేల్



**శామీర్‌పేట్, జూన్ 30(జనంసాక్షి) :** తెలంగాణ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను బేగంపేట్‌లోని తెలంగాణ టూరిజం హోటల్‌లో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్‌పేట్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మామిళ్ల శ్రీనివాస్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి వరకు బీజేపీ కార్యకలాపాలను విస్తరించే అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలతో మమేకమై పనిచేయ్యాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు మరియు కొత్త ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహించాలని చర్చ జరిగినట్లు సమాచారం. అలాగే తెలంగాణలో బీజేపీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని నితిన్ నబీన్ సూచించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.



# 35 సంవత్సరాల విశిష్ట సేవ

### అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ డబ్ల్యూ.పి.సి.కె.అరుణ పదవీ విరమణ

**అంబర్‌పేట్ 30 జూన్ (జనంసాక్షి ) :** ప్రస్తుతం అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె. అరుణ (బ్రూజ నం. 8490), 35 సంవత్సరాలకు పైగా నిబద్ధత, అంకితభావంతో కూడిన సేవలను అందించి, వయోపరిమితి నిండడంతో 30 జూన్ 2026న హైదరాబాద్ సిటీ పోలీస్, తెలంగాణ పోలీస్ శాఖ నుండి పదవీ విరమణ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలసలో 05 జూన్ 1965న జన్మించిన కె. అరుణ, దివంగత పి. రాజారావు కుమార్తె. ఆమె తన ఎస్.ఎస్.సి విద్యను పూర్తి చేసి, 16 నవంబర్ 1991న హైదరాబాద్ సిటీ పోలీస్‌లో మహిళా కానిస్టేబుల్‌గా చేరారు. ఆమె 1991-1992 కాలంలో విజయనగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ప్రాథమిక పోలీస్ శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఆమె తన సుదీర్ఘమైన, విశిష్టమైన వృత్తి జీవితంలో పలు కీలకమైన పోలీస్ విభాగాలు, పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. ఇందులో ఉమెన్ పోలీస్ స్టేషన్, శాలిబండ పోలీస్ స్టేషన్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్, మలక్‌పేట్ పోలీస్ స్టేషన్, మలక్‌పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్, చిలకలగూడ పోలీస్ స్టేషన్, చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్, ఆమె పదవీ విరమణ పొందే వరకు సేవలందించిన అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. తన సేవా కాలంలో శ్రీమతి కె. అరుణ ఎంతో అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ మరియు వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా సేవ, ట్రాఫిక్ నియంత్రణ, పండుగల బందోబస్తు ఏర్పాట్లు, సమయానుకూలంగా తనకు అప్పగించిన ఇతర పోలీస్ బాధ్యతలలో ఆమె చురుగ్గా పాల్గొన్నారు. ఆమె కనబరిచిన అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా, ప్రతి నెల అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు 15 నగదు బహుమతులు, 10 గుడ్ సర్వీస్ ఎంట్రీలను అందుకున్నారు. కె. అరుణ అందించిన విలువైన సేవలను హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం ఈ సందర్భంగా కొనియాడుతూ, కృతజ్ఞతలు తెలుపుతోంది. అలాగే ఆమె పదవీ విరమణ అనంతర జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## రైతు భరోసా కార్యక్రమానికి బయలుదేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మోమిన్ పేట జూన్ 30 (జనంసాక్షి) :** కేసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి రైతు భరోసా మీటింగ్ హైదరాబాదుకు బయలుదేరిన కేసారం గ్రామ సయ్యద్ అలీపూర్ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా బస్సు ప్రయాణంలో బయలుదేరారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు వెంకట్ రెడ్డి. లాయర్ అల్లి డబ్బ మానయ్య నరసింహులు విజయ్ కుమార్ మహేష్ కుమార్ ప్రభాకర్ ఆశయ్య ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించుకొని వస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు

## గ్రామాలలో ప్రజల భద్రత బలోపేతానికి సీసీ కెమెరాల ఏర్పాటు

### సీఐ భూపాల్ శ్రీధర్



**చేవెళ్ల, జూన్ 30 (జనంసాక్షి)** గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత పటిష్ఠం చేస్తుందని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మండలం నాంచేరి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు అందించిన రూ.3.75 లక్షల చెక్కును మంగళవారం సీఐ భూపాల్ శ్రీధర్ సమక్షంలో నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్‌కు అందజేశారు. నాంచేరి, ఇంద్రారెడ్డి నగర్, కిష్టాపూర్, ఖానాపూర్ గేట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు కుంచం కుమార్, ఇంద్రపాటి రాఘవ రెడ్డి (టిల్లు) ఈ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు గ్రామ భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ... దాతలకు గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీసీ కెమెరా ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.